తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
09 ఏప్రిల్ 2026
పేజీలు : 12
Follow :



# అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లా కమిటీ



- డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి
- డోర్నకల్- గద్వాల లైన్ పూర్తి కాకపోతే ఎమ్మెల్యేలతో కలిసి పాదయాత్ర చేపడతా
- నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి
- గొల్లపల్లి- చీర్కపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది బిఆర్ఎస్ నాయకులే
- స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి
- ఏఐసిసి, రాష్ట్ర స్థాయి ఉన్న కమిటీని జిల్లా స్థాయిలో పునర్వ్యవస్థీకరించడం శుభ పరిమాణం
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 8 జనంసాక్షి
పొలిటికల్ అఫైర్స్ కమిటీ అత్యంత కీలకమైన ,పటిష్టమైన వ్యూహంతో నిర్ణయాధికారంగా అధిష్టానంలో పనిచేస్తుందని, అలాంటి ( పీఏసీ) పొలిటికల్ అఫైర్స్ కమిటీని జిల్లాలో ఏర్పాటు చేయడంతో జిల్లాస్థాయిలో ప్రతిష్టాత్మకంగా మారబోతుందని డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో (పీఏసీ) పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డిలు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ పొలిటికల్ అఫైర్స్ కమిటీ జిల్లాలో ఏర్పాటు చేయడం క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసినందుకు శుభపరిమానానికి దోహదపడుతుం దన్నారు. అలాగే ఎప్పటికప్పుడు రాజకీయ పరిస్థితులపై సమర్పించడం పార్టీ ఆచూరించాల్సిన వ్యూహాలను కమిటీ ఖరారు చేస్తుందన్నారు. ఈ ఎన్నికలు వచ్చినా టికెట్లు కేటాయింపు రిజర్వేషన్లు వంటి అంశాలపై కీలక నిర్ణయాలపై పార్టీ అంతర్గత వ్యూహరచన, అలాగే సీనియర్ నాయకుల అనుభవాన్ని ఉపయోగించుకుని వారిని భాగస్వామ్యం చేసినందుకు, అధిష్టానం ఆదేశాల మేరకు పొలిటికల్ అఫైర్స్ జిల్లా కమిటీ వేదికగా పనిచేస్తుందన్నారు. మిగతా4లో



# తల్లి ,బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి
- ఆరోగ్య పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, ఏప్రిల్ 08 (జనం సాక్షి)
తల్లి, బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "సేఫ్ మదర్ డే" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సి-సెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, తల్లి--బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం మిగతా4లో

# ఇతర రాష్ట్రాల ధాన్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 8 (జనం సాక్షి);
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడే వారిపై సస్పెండ్ వేటు తప్పదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.
బుధవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 87 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 9వ తేదీ నుంచి కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రైతులు తాము పండించిన ధాన్యంను తమ కల్లాల వద్దే బాగా ఆరబెట్టుకుని వస్తే కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఆరబెట్టే అవసరం ఉండదన్నారు. ఈ విషయంలో సంబంధిత ఏఈవోలు అన్నదాతలకు అవగాహన కలిగించాలన్నారు. మిగతా2లో



## పాత కక్షలతో యువకుడి దారుణహత్య

6 మంది నిందితులను రిమాండుకు తరలించిన పోలీసులు

కల్వకుర్తి డీఎస్పీ సాయిరెడ్డి వెంకటరెడ్డి

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 08,జనంసాక్షి :-
ఆస్తి కోసం పగలు,ప్రతీకరాలు పెంచుకొని హత్య చేసిన ఘటనలో 6 గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని కల్వకుర్తి డివిజన్ డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన వివరాలను వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 4వ తేదీన కల్వకుర్తి డివిజన్ లోని వెల్దండ మండల పరిధిలోని మిగతా2లో

# వసతి గృహాలలో మెనూ తప్పనిసరి అమలు చేయాలి

- కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 8(జనం సాక్షి):నారాయణపేట జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం తప్పనిసరి అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బాలుర, ఆనంద నిలయం ( బాలికల) వసతి గృహాల ను తనిఖీ చేశారు. బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లను, గదులను, డైనింగ్ హాల్, వసతి గృహ పై కప్పు ను పరిశీలించారు.వంటగది లో సరుకుల నాణ్యతను చూశారు. అక్కడి మెనూ బోర్డును చూసి, మెనూ ప్రకారం టిఫిన్, స్నాక్స్, రాత్రి భోజనం ఇస్తున్నారా అని హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించా రు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మెనూ ను తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు.వసతి గృహం లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం సమీపంలో ఉన్న ఆనంద నిలయాని (బాలికల వసతి గృహం) కి వెళ్ళి పరిసరా లను చూశారు. వంటగది లోకి వెళ్ళి వంట మనుషు లతో మాట్లాడి మెనూ గురించి ఆరా తీశారు.రోజూ ఖచ్చితంగా మెనూ ప్రకారమే పిల్లలకు ఆహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అదనపు మరుగు దొడ్ల కోసం ప్రతిపా దనలు చేసి పంపాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరే షన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, వార్డెన్ నిర్మలా పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి సీనియర్ నేత నాగరాజ్

కృష్ణ, ఏప్రిల్ 8 (జనం సాక్షి): మండలం బిజెపి సీనియర్ నాయకులు నాగరాజ్ కులకర్ని బుధవారం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కులకర్ణికీ బిఆర్ఎస్ కండువా కప్పి మాజీ శాసన సభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్, కుసుమూర్తి సర్పంచ్ మోనేష్, మాజీ శివప్ప, నాగరాజ్,అన్వర్ హుస్సేన్, మన్నన్ , తదితరులు, పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి గల్లంతు



రేవల్లి, ఏప్రిల్ 09 (జనంసాక్షి)
కెనాల్ లో ఈతకు వెళ్లి విద్యార్థి గల్లంతయిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గుడిపల్లి రిజర్వాయర్ డి8 కెనాల్ లో నాగర్ కర్నూల్ జిల్లా, పెద్దాపురం గ్రామానికి చెందిన పులి రవికుమార్ తండ్రి మషన్న (16), మంగళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. బుధవారం ఉదయం తల్పునూర్ గ్రామ శివారులో గల మృతదేహం లభ్యమైనది. మృతదేహాన్ని పోస్టుమార్టం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసిన శేరుపల్లి కాంగ్రెస్ నాయకులు

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 8 జనం సాక్షి
శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని శేరుపల్లి గ్రామంలో పలు సమస్యలు ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పాఠశాలలో అదనపు తరగతులు గదులు. పాఠశాల కాంపౌండ్ ఆవరణంలో వర్షపు నీరు నిల్వ.శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ దేవాలయం నందు వాటర్ ఇబ్బందులు , పలు వార్డులో డ్రైనేజీ నిర్మాణం,గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణం వంటి సమస్యలను.ఎమ్మెల్యే తో చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే గారు స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తాను అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీర్ల నాగరాజ్ సాగర్, ఉపసర్పంచ్ బిచ్చన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు బంగారు రవి, కొండరాజు, తదితరులు పాల్గొన్నారు.



# పాత కక్షలతో యువకుడి దారుణహత్య

పోతేపల్లి రోడ్డులో మారుతి జెన్ కారును టిప్పర్ ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న రుద్రాక్షల మహేష్(27) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మేఘన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వెల్దండ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించగా హత్య అనే నిర్ధారణకు వచ్చి వారి దైన శైలిలో విచారణ చేపట్టారు."నెల 7న తిమ్మరాశి పల్లి గ్రామ శివారులో గల వారి వ్యాపార పందుల షెడ్డు దగ్గర పట్టుకొని రిమాండ్ కి తరలించామని డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు.

నిందితులు 5 మంది కల్వకుర్తి పట్టణం కాగా మహిళ వెల్దండ వాసి అని ఆయన అన్నారు. ఏ1 మొదలుకొని ఏ5 వరకు గల నిందితులు మృతుడిపై పగ పెంచుకుని తమ ఉమ్మడి ఆస్తి విషయంలో,గతంలో వాళ్ళ పైన కేసులను మూలకారకుడనీ మనస్సులో పెట్టుకుని అతడిని హతమార్చడానికి కుట్ర పన్నారని,ఈ పథకాన్ని అమలు చేయడానికి వా ఏ6 బురాన్ అనే టిప్పర్ వాహన డ్రైవర్ కు రూ. 2 లక్షల సుపారీ ఇచ్చారని ఆయన అన్నారు.

ఈ హత్యలో పాల్గొన్న ఏ1, ఏ2, ఏ3 లపై గతంలో కేసులున్నాయని,వీరిపై రౌడీ షీట్ నమోదు చేస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును త్వరతగిన ముగించి అరెస్ట్ చేసిన వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ కురుమూర్తి, కానిస్టేబుళ్లు కిశోర్ రెడ్డి,ఆంజనేయులు,కౌసల్య, నవీన్ ను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు.

## కర్ణాటక మహిళా అండర్ 15 జోనల్ క్రికెట్ జట్టుకు గురుజాల్ శ్రద్ధా మాలిపాటిల్ ఎంపిక






కృష్ణ, ఏప్రిల్ 8 (జనం సాక్షి): మండలం బిఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు గురుజాల్ శివరాజ్ పాటేల్ కుమార్తె శ్రద్ధ మాలి పాటిల్ కర్ణాటక రేస్ స్కూల్ రాయచూర్ కరస్పాండెంట్ మోహన్ రెడ్డి అండ్ స్టాప్, సముక్షంలో అండర్ -15 మహిళా క్రికెట్ జోనల్ స్థాయిలో ఎంపిక కావడం విశేషం. చిన్న వయస్సులోనే క్రీడా రంగంలో ఆమె సాధిం చిన ఈ విజయం, ఆమె కష్ట పడి చేసిన సాధనకు అంకిత భావానికి ప్రతిఫలంగా నిలిచింది.ఈ సందర్భంగా ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆమె ఇలాంటి విజయాలను మరింత సాధిస్తూ, రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగి దేశానికి గౌరవం తీసుకురావాలని మనస్పూర్తిగా కోరారు. ఆమె ప్రతిభ పట్టుదల భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకుంటుందని నాకు నమ్మకం వ్యక్తం చేశారు..ఆమెకు మార్గదర్శక త్వం అందించిన జై విజయ క్రికెట్ అకాడమీ, రాయచూర్ చైర్మన్ శ్రీనివాస నాయక్ కోచ్ , అలాగే ముత్తు సిద్ధలింగయ్యకి యాదగిరి , సహకరించిన ప్రతి ఒక్కరికీ శివరాజ్ పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు..ఇలాంటి విజయాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని అన్నారు. గ్రామస్తులు , స్నేహితులు, హర్షం వ్యక్తం చేశారు.

## ఇతర రాష్ట్రాల ధాన్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని, వివిధ రిజిస్టర్‌లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.
ముఖ్యంగా వరి ధాన్యం కొనుగోలు, మిల్లులకు రవాణా చేసిన వివరాల రిజిస్టర్లో ప్రతి అంశాన్ని పూరించాలని ఆదేశించారు. ధాన్యం రకం, మిల్లుకు పంపిన తేదీ, తేమశాతం, తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశాక వారికి 24 గంటల్లోనే డబ్బులు వచ్చేలా అవసరమైన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశించిన క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనాలని, ఇతర రాష్ట్రాల ధాన్యం కొనుగోలు చేస్తే బాధ్యులపై సస్పెండ్ వేటు తప్పదని హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,పౌర సరఫరాల జిల్లా అధికారి స్వామి కుమార్,మేనేజర్ విమల,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన



### - సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

### - బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ యూనియన్ అభినందన సభ

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 08 (జనం సాక్షి) కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు రక్షించుకుంటామని, కార్మికులను కంటికి రెప్పలా కాపాడేది సీఐటీయూనే అని సీఐ టీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. బుధవారం సంగారెడ్డిలో జరిగిన బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ యూనియన్ అభి నందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుక్క రాములు హాజరై మాట్లాడారు మెరుగైన వేతన ఒప్పందాలు, కార్మికులకు సౌకర్యాల సాధన సీఐటీ యూతోనే సాధ్యమన్నారు. కార్మిక వ్యతిరే కమైన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాల్సి ఒదేనన్నారు. నిత్యావసర ధరలు పెరిగినా కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదని అన్నారు. పెరిగిన ధరలతో ఒక్కొక్క కార్మికు లపై మోయలేని భారం పడుతుందనన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యకులు, యూనియన్ అధ్యక్షుడు బి. మల్లేశం, యూనియన్ గౌరవ అధ్యక్షుడు ప్రవీణ్, కార్యదర్శి శ్రీనివాస్, యూనియన్ నాయకులు జనార్దన్, సంజీవరావు, శ్రీనివాస్, వీరేశం, రమేష్, సాయిలు, నర్సింగ్ రావు, వీరేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం



కోహెడ ఏప్రిల్ 08 (జనంసాక్షి): మండల కేంద్రంలోని అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ గా స్థానిక సర్పంచ్ బందెల సుజాత - బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎలాంటి పోషక ఆహార లోపాలు లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు అన్న ప్రాసన నిర్వహించారు.
తర్వాత అంగన్వాడి కేంద్రం నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్నటువంటి ముగ్గురు విద్యార్థినులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. అంగన్వాడి కేంద్రం 2 టీచర్ జి. విజయ, ఆయా బందెల లక్ష్మి ,ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు, సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్, బీసీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్శనాల నారాయణ, సిఏ హేమలత, ఆశా వర్కర్ కొంకటి అశ్విని, విద్యార్థిని, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# ఆర్టిజెన్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తూప్రాన్ ఏప్రిల్ 8 ( జనం సాక్షి):
విద్యుత్ సంస్థల పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తూప్రాన్ డి ఈ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నటువంటి ఆర్టిజన్స్ , ఇతర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తూప్రాన్ విద్యుత్ డి డి కార్యాలయంవద్ద జరుగుతున్న సమ్మె కు సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సందర్భంగా సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో సంస్థను నమ్ముకొని దాదాపు 20, 25 సంవత్సరాల నుండి ఆర్టిజన్స్ పనిచేస్తున్నారని. గత ప్రభుత్వం ఈ సంస్థలో 23667 ఆర్టిజన్స్ ను ఈ సంస్థలో విలీనం చేసుకోవడం జరిగిందని కానీ విద్యుత్ సంస్థ పుట్టినప్పటి నుండి ఈపీఎస్సీబీ ఒకటే రూల్స్ అమలు జరుగుతుందని ఈ రూల్ కాకుండా స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఆర్టిజన్స్ ఈ సంస్థలో విలీనం చేసుకోవడం జరిగిందన్ని ఒకే సంస్థలో ఒకే రూల్స్ ఉండాల్సింది పోయి బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ ఆర్టిజన్స్ కి ఇవ్వడం జరిగిందన్ని ఆ ఆర్డర్ ప్రకారం అయినా ఐదు సంవత్సరాలు తర్వాత గ్రేడ్ చేంజ్ ప్రమోషన్స్ ఇవ్వాలన్ని నేటికీ ఎనిమిది సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఎలాంటి గ్రేడ్ చేంజ్ లేదు ఎలాంటి ప్రమోషన్స్ లెవన్నీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ఆనాడు పాదయాత్రలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అలాగే విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు పాదయాత్రలో మా ప్రభుత్వం రాగానే ఆర్టిజన్స్ అందరిని పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారాన్ని ఈ ప్రభుత్వం వచ్చి కూడా దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తుంది. అయినా ప్రభుత్వం గానీ, యాజమాన్యంలో గాని ఎలాంటి స్పందన లేదు అన్ని ఈ విద్యుత్ సంస్థలో ఉన్న తొమ్మిది సంఘాలను ఏకమై జేఏసీగా ఏర్పడడం శుభపరిణామం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ కింద డిమాండ్న్ను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలి ఏపీ ఎస్ ఇ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలనీ ఆర్టిజన్ కాకుండా మిగిలిపోయిన నాన్ ఆర్టిజన్ కార్మికులను ఆర్టిజన్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆన్‌మాన్ కార్మికులను ఈ సంస్థలో విలీనం చేసుకోవాల నీ. పీస్ రేట్ కార్మికుల్ని మీటర్ రీడర్స్ ని జీవో నంబర్ 11 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, 2026 పి ఆర్ సి కమిటీ వెంటనే వేయాల నీ సమ్మెకు సిఐటియు మెదక్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కావున జిల్లాలోని కార్మికులందరూ పెద్ద ఎత్తున సమ్మె లో పాల్గొని ప్రభుత్వం యాజమాన్యం, మెడలు వంచి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (సిఐటియు) యూనియన్ జిల్లా కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షులు రాజు నాయక్, దుర్గేష్,రాజు,రాజిరెడ్డి,హరికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## శివ శివాని బ్రిలియంట్ పాఠశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలు

మహబూబ్‌నగర్ రూరల్, ఏప్రిల్ 8(జనం సాక్షి ): శివ శివాని బ్రిలియంట్ పాఠశాల ఎన్ కిడ్జ్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ మరియు గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటి ఫౌండర్, గురుకుల ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపాల్ డా. శివ ప్రకాశ్ వాస, కార్పొరేటర్ పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ వాస మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని దేశానికి తమ వంతు సేవ చేయాలని, మనం చదివిన చదువు మన దేశ ప్రగతికి తోడ్పడాలని కోరారు. కార్పొరేటర్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఎక్కువగా సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేస్తున్నారని, సోషల్ మీడియాను మంచిగా ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా పాఠశాల పాఠశాల ఛైర్మన్ కోట్ల నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఒక నూతన విద్యా విధానంలో చదువును అందిస్తున్న పాఠశాలలో శివ శివాని బ్రిలియంట్ పాఠశాల ఒకటని, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పాఠశాలను నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. సమాజం పై విద్యార్థులకు అవగాహన కల్పించుటకు ప్రతిరోజు దినపత్రికను చదివించడం తల్లిదండ్రులు విద్యార్థులకు అలవాటు చేయాలని, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన సామర్థ్యాలను కల్పించడానికి తమ పాఠశాలలో 24/3, డే ప్లానింగ్, ఎవల్యూషన్ అనే నూతన విద్యా విధానాన్ని పాటిస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో 20% సమయాన్ని ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు సన్నదమయ్యే విధంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుల కృషిని ఆయన ప్రశంసించారు. విద్యార్థులు మంచి విలువలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. ముఖ్య అతిథుల మాట్లాడిన అనంతరం చిన్నారులకు తమ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, వినోద కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు భారీగా హాజరై విజయవంతం చేశారు.




## ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలి

**– సురక్షిత మాతృత్వం కొరకు వైద్యుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలి**

**– జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ పి. అమరేందర్**

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 8 (జనంసాక్షి):
ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ తెలిపారు. బుధవారం నాడు 99 రోజుల ఆరోగ్య మిషన్ కార్యక్రమం లో నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రిలో గర్భవతులకు బాలింతలకు సురక్షిత మాతృత్వం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ మాట్లాడుతూ, సమాజంలో మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని, మహిళా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి మహిళ విద్యావంతురాలు అయితే వైద్యులు ఆరోగ్య సిబ్బంది చెప్పిన విషయాలు పట్ల సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతుందని, మహిళలు గర్భం దాల్చడానికి ముందుగా మానసికంగా సంసిద్ధం కావాలని, రక్తహీనత నివారించడానికి స్థానికంగా లభించే ఆకుకూరలు, కాయగూరలు, పళ్ళు, తృణధాన్యాలు తదితర పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని, బిడ్డకు బిడ్డకు మధ్య 3 సంవత్సరాల వ్యవధి కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని తెలియజేశారు. డిఎంహెచ్ఓ డాక్టర్ కే. రవికుమార్ మాట్లాడుతూ, గర్భం దాల్చిన మహిళా 12 వారాల లోపు ఎఎన్ఎం దగ్గర నమోదు చేసుకోవాలని, ఐరన్ ఫోలిక్ క్యాప్సిల్స్, క్యాల్షియం మాత్రలు తప్పకుండా గర్భవతులు వేసుకోవాలన్నారు. జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ, గర్భం దాల్చిన ప్రతి మహిళ కాన్పు తర్వాత తల్లి బిడ్డ క్షేమంగా (సురక్షిత మాతృత్వం)ఉండేలా ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని, జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సుశిక్షితులైన నర్సింగ్ సిబ్బంది, వైద్య నిపుణులు ఉన్నారని , వారి సూచనలు ప్రతి గర్భవతి పాటించాలని తద్వారా 90శాతం సాధారణ ప్రసవాలు జరుగుతాయని తెలియజేశారు. తదనంతరం స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ నీలిమ, డాక్టర్. ప్రియ గర్భవతులకు, బాలింతలకు తగిన సూచనలు సలహాలు తెలియజేశారు. తర్వాత జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా సురక్షిత మాతృత్వ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్. రవి శంకర్, డాక్టర్. ప్రశాంత్, ఆర్ఎంఓ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మణ్, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి, నర్సింగ్ సూపరిండెంట్లు, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, నర్సింగ్ అధికారులు వివిధ గ్రామాల గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.





## జయ శ్రీనివాస్‌కి దళిత రత్న అవార్డు

అమీన్పూర్, ఏప్రిల్ 8 (జనం సాక్షి)
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ కు చెందిన జయ శ్రీనివాస్ ను రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డుతో సత్కరించింది. బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ దళిత రత్న అవార్డులను ప్రకటించింది. బుధవారం హైదరాబాదులో ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్, ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ బాబు, ఉపాధ్యక్షుడు రుద్రారం శంకర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదిఏళ్ళుగా తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం తనకు అందించిన అవార్డు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. సమాజంలో మరింత సేవ చేసేందుకు ఉత్సాహంగా ముందుకు సాగుతానని తెలిపారు.

## వేద రెస్టారెంట్‌ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 8 (జనం సాక్షి) : సంగారెడ్డి పట్టణంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన వేద మల్టీ క్యుసిన్ రెస్టారెంట్‌ను బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణం రోజురోజుకు విస్తరిస్తోందని, ఐఐటి హైదరబాద్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు హైదరాబాద్ నగరానికి చేరువ లో ఉండటం తో ఎంతో మంది సంగారెడ్డి నుండి నిత్యం రాకపోకలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజల అవసరాల కు తగ్గట్టు గా అదే స్థాయిలో హోటళ్ళు, రెస్టారెంట్ లు, వ్యాపార సముదాయాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వేద రెస్టారెంట్ ద్వారా ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, నాయకులు కూన సంతోష్, శ్రీశైలం , కౌన్సిలర్లు శైలేష్ రెడ్డి, రమేష్, రవి నాయక్, వంశీ, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలతోనే జాగృతిలోకి : రంజిత్ కుమార్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనం సాక్షి) నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రంజిత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం జాగృతి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. నేడు ఆయన ఆధ్వర్యంలో గద్వాల నుంచి 150 వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించిందన్నారు. జాగృతి పార్టీతో తెలంగాణ అభివృద్ధి సాధ్యమని అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నేతలు పార్టీలో చేరనున్న నేపథ్యంలో గద్వాలలోని నది అగ్రహారంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అణగారిన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని ఆన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# తల్లి ,బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని సూచించారు. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున మైనర్ బాలికల వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.... సురక్షిత ప్రసవాలు మరియు తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భధారణ సమయంలో సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహారం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. సమగ్ర ప్రణాళికతో పనిచేసి మాతృ మరణాల రేటును (మేటర్నల్ మోర్టలిటీ ) జీరోకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు.కొత్తగా తల్లులైన మహిళలకు అవసరమైన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి--బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.



# హై లెవల్ బిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన

## - వర్షాకాలం రాకపోకల అంతాయానికి చెక్



నర్వ ఏప్రిల్ 8(జనంసాక్షి):
నర్వ మండలంలోని సీపూర్ కల్వాల్ గ్రామాల మధ్యలో వానాకాలం వస్తేచాలు పాలుమార్లు చిన్న చితక వానలకే వర్షపు నీరు బిడ్జ్ పై పరుతూ రోజుల తరబడి బాటసారులకు వాహనదారులకు చాలా అంతరాయం ఏర్పడేది, ఇవిషయాన్నీ చాలా సార్లు జనంసాక్షి దినపత్రికలో ప్రచురించగా స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి ప్రభుత్వంతో చర్చించి పట్టుదల వదలక ఇసారి వర్షాకాలం మళ్ళీ ప్రజలు ఇబ్బంది పడకూడదని తలంచి వెంటనే రూ.6.4 కోట్ల వ్యయంతో వంతెన మంజూరి చేయించారు.అనంతరం నర్వ నుండి జక్కనపల్లి వరకు రూ.90 లక్షల వ్యయంతో కాజ్వే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు ఓపెనింగ్ చేసి మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, ఎంపీడీఓ శ్రీనివాస్,ఎమ్ఆర్ఓ మల్లారెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్,ఇరు గ్రామాల సర్పంచులు,సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు. అడిగిన వెంటనే మాగ్రామ ప్రజల అవస్తాను గుర్తించి హై లెవల్ బిడ్జ్ మంజూరి చేయించిన మంత్రి శ్రీహరికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లా కమిటీ




అలాగే పీఏసీ లో 17 మంది సభ్యులు ఉంటారని సూచించారు. బుధవారం నిర్వహించిన పీఏసీ కమిటీ లో ప్రతిపాదించిన ఎజెండా సంస్థ విస్తరణలో భాగంగా బిఎల్ఏ 1, బిఎల్ఏ 2 త్వరగతిన నియమించుకొని ముందుకెళ్లాల న్నారు. దీంతో పాటుగా జిల్లా కార్యాలయానికి కేటాయించిన ఎకరా స్థలంలో నిర్మాణానికి సంబంధించిన నమూనా తయారైన వెంటనే జిల్లా పార్టీ కార్యాల యానికి ఈ నెల 30లోగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ చేతుల మీదగా శంకుస్థాపన కు శ్రీకారం చుట్టాలని కమిటీ తీర్మానించింది అని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల కోసం మిడ్ డే మిల్స్ ఏర్పాటు చేసినందుకు రాజ కమిటీ సభ్యులందరూ హర్షించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ డోర్నకల్- గద్వాల రైల్వే లైన్ నాగర్ కర్నూల్ వనపర్తి తో పాటు పలు ప్రాంతాల ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ... గొల్లపల్లి - చీర్కపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది బిఆర్ఎస్ నాయకులేనని అన్నారు. 2015 నుంచి 18 వరకు ఇచ్చిన జీవోలు, ఇరిగేషన్ శాఖ చేసిన సర్వేలు, అంచనా ప్రణాళికలు, రిజర్వాయర్ ఏర్పాటు చేసేందుకు అనుమతించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావు ఏ ముఖం పెట్టుకుని మళ్లీ రిజర్వాయర్ వద్దకు వస్తున్నారని ఘాటుగా ప్రశ్నించారు.

ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..
బిజెపి నాయకులు చేస్తున్న "ఓటు చోర్" పై లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బయట పెడితే.. బిజెపి ప్రభుత్వం పైఎత్తులు వేస్తూ... కేంద్ర ఎన్నికల సంఘం బిజెపి పార్టీకి అంతర్గతంగా పనిచేస్తుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ లో ఉన్న నికార్సైన పార్టీ కార్యకర్తలకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు దుర్మార్గమైన ఆలోచనతో ముందుకు వెళ్తోందని దియాబద్దారు. అందుకోసం క్షేత్రస్థాయిలో సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర అధిష్టానం పనిచేస్తుందని మాట్లాడారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి పాలమూరు ప్రజలకు కోసం అంకితం చేస్తా అని... అబద్ధపు మాటలతో పాలమూరు ప్రజల అమాయకత్వంతో ఆడుకుంది కేసీఆర్ అని అన్నారు. పాలమూరు ప్రజల సుభిక్షంగా ఉండాలంటే.. ముందుగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలి కానీ అలా చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేసి చరిత్రలో నిలిచిన కేసీఆర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్, రాజేంద్రప్రసాద్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ సువర్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కార్యదర్శి విజయలక్ష్మి, ధనలక్ష్మి , కోళ్ల వెంకటేష్, సహదేవు , చంద్రమౌళి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రైవేటు ఆసుపత్రుల్లో పేదలతో తక్కువ ఫీజులు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 8 (జనం సాక్షి) జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రిలలో పేదలకు తక్కువ ఫీజులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం సేఫ్ మదర్ హుడ్ కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలోని అన్ని వైద్యశాలల డాక్టర్లు, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అన్ని ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ కావాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట ప్రకారం నేరం కాబట్టి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రతి ఆసుపత్రిలో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏటా పదివేలకు పైగా ప్రసవాలు జరుగుతుండగా ఇందులో సుమారు 5,000 ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్నాయన్నారు. మిగిలిన వాటిలో 2500కు పైగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగుతుండగా, మరో 2500 పైగా ప్రసవాలు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. గర్భిణి స్త్రీల వివరాలు ఆయా ప్రాంతాల్లోనే ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు తెలుస్తుంది కాబట్టి ప్రతి ఒక్క గర్భిణి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ, శస్త్ర చికిత్సల ప్రసవాలతో పాటు ఇతర వైద్య సేవలకు తీసుకునే ఫీజుల వివరాలతో ఆయా వైద్యశాలలలో బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరుపేద ప్రజలు వైద్యం కోసం తమ ఆసుపత్రులకు వచ్చినప్పుడు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో వారికి తక్కువ డబ్బులతో చికిత్స అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వేస్టేజీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వైద్యశాలల పరిసరాలు పరిశుభ్రతతో ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీబి స్క్రీనింగ్ లో జోగులాంబ గద్వాల జిల్లా వెనుకబడిందని, క్షయ రోగులకు ప్రభుత్వం నుంచి అందే సహకారాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి వివరించారు. అనంతరం సేఫ్ మదర్ హుడ్, గృహ ఆధారిత నవజాత శిశు సంరక్షణ, తదితర అంశాలపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, ప్రోగ్రాం అధికారులు ప్రసూన రాణి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని అందించాలి

## హోటల్ వేద మల్టీ చైనీస్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 08 (జనం సాక్షి)
సంగారెడ్డి పట్టణంలో ఆధునిక సాంకేతిక పరికరాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా రూపొందించిన "హోటల్ వేద మల్టీ చైనీస్ రెస్టారెంట్"ను స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా అద్భుతమైన ఇంటీరియర్ డిజైన్, ఆధునిక లైటింగ్ వ్యవస్థలు, సరికొత్త ఫుడ్ ప్రెజెంటేషన్‌తో ఈ రెస్టారెంట్‌ను నిర్వాహకులు ఏర్పాటు చేశారు . కుటుంబాలతో పాటు యువతకు అనుకూలంగా ఉండేలా విభిన్న రకాల చైనీస్ వంటకాలతో ప్రత్యేక మెను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలో ఇలాంటి ఆధునిక రెస్టారెంట్లు ప్రారంభం కావడం అభివృద్ధికి సూచిక అని తెలిపారు. నిర్వాహకులను ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు . స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణానికి కొత్త గుర్తింపు వస్తుందని అన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ లు లాదే మల్లేశం ,పొన్న రాజేందర్ రెడ్డి, జలేందర్, మాజీ కౌన్సిలర్ మాజిద్, విష్ణు ,పార్టీ నాయకులు శ్రవణ్ రెడ్డి, చింటూ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య

## కాళ్లకల్ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్



తూప్రాన్ ఏప్రిల్ 8( జనం సాక్షి): కాళ్లకల్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని కాలకల్ గ్రామ సర్పంచ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ తెలిపారు. కాళ్లకల్ ఉన్నత పాఠశాలను బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ కరపత్రాన్ని కాళ్లకల్ గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉత్తమ అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, శాస్త్రీయ విద్య లభిస్తుందని, విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజనం లభిస్తుందని తెలిపారు. సాధారణ విద్యతో పాటు వృత్తి విద్యలో నైపుణ్యం కలిగేలా ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఎలాంటి ఫీజులు ఉండవని, తల్లిదండ్రులు ఆలోచించి విద్యార్థిని విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లోనే నమోదు చేయాలని విజ్ఞప్తి చేసినారు. ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, భవిత సెంటర్, విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా విజ్ఞాన విహారయాత్ర ఉంటుందని తెలిపినారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రత్యేక నమోదు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను అధిక సంఖ్యలో నమోదు చేయగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కైరున్నిసా వార్డ్ మెంబర్లు మనిషా మల్లేష్, నవీన సత్యనారాయణ ,కనిగిరి అనసూయ కృష్ణ, ఇర్ఫాన్ ,ఆరిఫ్ , కవిత శ్రీశైలం కొమ్ము సురేష్ ఉపాధ్యాయులు నరసింగం, స్టెల్లా, ఉమాదేవి, నాగిరెడ్డి, మాలతి పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 8 (జనం సాక్షి)
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు,సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల,గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఏటిఎంల వద్ద అప్రమత్తత ఉండాలి : సీఐ



నారాయణపేట ఏప్రిల్ 8(జనం సాక్షి):బ్యాంక్ ల వద్ద ఏ టి ఎం ల వద్ద అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట సిఐ శివ శంకర్ తెలిపారు. నారాయణ పేట జిల్లా కేంద్రం లో బుధవా రం పోలీసు అధికారులు బ్యాంకులు, ఏటీఎంల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చి కస్టమర్లకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అధికారులు పలు బ్యాంకులను సందర్శించి, అక్కడికి వచ్చే కస్టమర్లతో మాట్లాడి నగదు లావాదేవీల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ముఖ్యంగా పెద్ద మొత్తంలో నగదు డ్రా చేసి ఇంటికి తీసుకెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల వద్ద రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు లావాదేవీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో దొంగలు కస్టమర్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అధిక మొత్తంలో నగదు డ్రా చేసే వారిని గమనించి,వారి వెంట వెళ్లి మార్గమధ్యలో దొంగతనాలకు పాల్పడే ఘటనలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. కస్టమర్లు తప్పనిసరిగా ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఏటీఎం వద్ద అపరిచితులకు కార్డు ఇవ్వకూడదుఏటీఎం పిన్ నెంబర్ ఎవరితోనూ పంచుకోకూడదుఅపరిచితులు చెప్పే మాటలను నమ్మరాదుఅధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా ఇద్దరు లేదా ముగ్గురు కలిసి వెళ్లాలి డబ్బులు తీసుకున్న వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఇంటికి చేరుకోవాలిఇంకా బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాలు జరిగి అకౌంట్లు డబ్బులు పోతే వెంటనే గోల్డెన్ అవర్స్ లో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి నేరాలను పూర్తిగా నివారించగలమని అధికారులు తెలిపారు.



## పిఎన్‌జీతో వంట గ్యాస్ సరఫరాకు కసరత్తు

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నడిగడ్డ,ఏప్రిల్ 8 (జనం సాక్షి) : భవిష్యత్తులో ఎల్పిజి గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పిఎన్ జీ తో కమర్షియల్ అవసరాలకు వంట గ్యాస్ సరఫరాకు కసరత్తు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం సిజిడి జిల్లా కమిటీ సభ్యులతో పిఎన్జి గురించి జిల్లా కలెక్టర్ జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. పైప్ లైన్ ద్వారా కమర్షియల్ అవసరాలకు గ్యాస్ పంపిణీ చేసేందుకు జిల్లాలో ఉన్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని, ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పైపుడ్ నాచురల్ గ్యాస్ సరఫరాకు మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారం అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, రోజుకు మూడు వేలకు పైగా సిలిండర్లు జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు 2400 బుకింగ్స్ జరుగుతున్నాయని, వినియోగదారులు గ్యాస్ బుక్ చేసిన మూడు రోజుల్లోనే డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేఘా కంపెనీ ప్రతినిధి వికాస్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి ఆరాధ్య ఫౌండేషన్ ముందడుగు

- శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన కౌన్సిలర్ గుంపల్లి కవిత



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 8 (జనంసాక్షి): ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో "సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్"ను ప్రారంభించి, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లోనే నెల రోజులపాటు కుట్టు శిక్షణ అందించబడింది. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేసి, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ ఎంజి మణిసాగర్, ఎంజి భ్రమరాంబ దేశిటిక్యాల, కౌన్సిలర్ కవిత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పలువురు మహిళలు కుట్టు విద్యను అభ్యసించి, స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు.

## సమ్మెబాట పట్టిన విద్యుత్ కార్మికులు

నర్సాపూర్ ఏప్రిల్ 8 (జనం సాక్షి) : నర్సాపూర్ (టీవీ ఏవి జెఏసి) ఆధ్వర్యంలో బుధవారం తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేయడానికి జిల్లా కేంద్రమైన మెదక్ డివిజన్ కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు తమ డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించబోము అంటూ ప్రజలకు కలిగించే ఇబ్బందులకు ప్రభుత్వానిదే బాధ్యత అని చైర్మన్ నాగరాజు, కన్వీనర్ పృథ్వీరాజ్, నాగరాజు, నర్సింగరావు, సురేష్ ,కోటేష్, లక్ష్మణ్ ,శాంతి కుమారి ,విష్ణు జనార్ధన్, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.





## వేసవి తాపం నుండి విముక్తి చలివేంద్రం ప్రారంభం

మల్దకల్ ఏప్రిల్ 8(జనంసాక్షి) : ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రయాణికులు గ్రామస్తుల దాహార్తిని తీర్చడానికి నాగర్ దొడ్డి గ్రామ స్టేజ్ దగ్గర బుధవారం గ్రామ సర్పంచ్ కె. వెంకటేశ్వరమ్మ సత్యన్న చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సర్పంచ్, ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఉపసర్పంచ్ జార్జి, పంచాయతీ సెక్రెటరీ తిరుమలయ్య,గ్రామ కార్యకర్త రాముడు తదితరులు పాల్గొన్నారు. వేసవిలో బాటసారుల దాహాన్ని తీర్చడం కన్నా మించిన సేవ లేదు గ్రామస్తులు, ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట ఏప్రిల్ 8(జనం సాక్షి):
రాంగ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య స్పష్టం చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్ సైడ్‌లో వాహనాలు నడుపుతున్న పలువురు వాహన దారులను గుర్తించి నిలిపివేసి, వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో, రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారికి హెచ్చరి కలు జారీ చేయడంతో పాటు, కొంతమందిపై చట్ట పరమైన చర్యలు కూడా తీసుకున్నారు.ఈ సంద ర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదా లు జరిగే అవకాశాలు ఎక్కు వగా ఉంటాయని తెలిపారు. చిన్న తప్పిదం కూడా ప్రాణాం తక ప్రమాదాలకు దారితీ స్తుందని పేర్కొన్నారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రత్యేకంగా యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిస రిగా ఉండాలని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరిం చారు. ప్రజల భద్రత కోసమే ఈ చర్యలు చేపడుతున్నా మని, అందరూ సహకరిం చాలని కోరారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీభవన్ ముట్టడి విజయవంతం చేయండి

**పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప ముదిరాజ్**

మక్తల్, ఏప్రిల్ 08 (జనంసాక్షి)
మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప ఆధ్వర్యంలో హలో ముదిరాజ్ చలో గాంధీభవన్ ముట్టడి పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని అన్నారు. మత్స్య శాఖలో కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులు చేప పిల్లల పంపిణీ పేరుతో విడుదలైన నిధుల దుర్వినియోగం పై విచారణ చేపట్టి నిందితులను శిక్షించి సామాన్య మత్స్య కార్మికులకు న్యాయం జరగాలని అన్నారు. కోకాపేట్ భవన నిర్మాణానికి పూర్తి చేసి పండుగల సాయన్న భవనంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజా వీరుడు పండుగల సాయన్న జయంతి, వర్ధంతిని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10 తేదీన గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమానికి బిసి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం బీసీ ముఖ్య నాయకులు శ్రవణ్, నరేష్ ముదిరాజ్, బాలు ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇన్ క్లూజివ్ లైవ్లీ హుడ్ ప్రోగ్రాంకు జిల్లా ఎంపిక

**– తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సమాఖ్య అధ్వర్యంలో కార్యాచరణకు స్వీకారం**

**గట్టు మండలంలో 15 గ్రామాల ప్రజలకు మేలు**

**– నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ సహకారం**

**– వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 8 (జనం సాక్షి)**
కేంద్ర ప్రభుత్వ నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ నిర్వహించబడుతున్న గట్టు మండలంలో పేద ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తెలంగాణ ఇన్ క్లూజివ్ లైవ్లీ హుడ్ ప్రోగ్రాం కు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ లైవ్లీహుడ్ ఇంక్లూసివే ప్రోగ్రాము అనేది తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సమాఖ్య అధ్వర్యంలో అమలు చేస్తున్న ఒక ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమం అని, దీని ప్రధాన లక్ష్యం పేద, బలహీన వర్గాల కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గట్టు మండలంలో అత్యంత వెనుకబడ్డ 15 గ్రామాలను ఎంపిక చేసి అక్కడ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లను నియమిస్తామన్నారు. ఈ సమన్వయకర్తలు ఆయా గ్రామాల్లో నిరుపేదలు ఎవరున్నారు, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, తదితర విషయాలపై సర్వే చేస్తారన్నారు. ఆర్థికపరమైన సమస్యలు ఉంటే కూడా ఫైనాన్షియల్ ఇన్ క్లూజివ్ ద్వారా, ప్రభుత్వ పథకాల పరంగా అర్హత కలిగిన వారిని గుర్తించి ఆర్థికంగా చేయూతనివ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఎంపిక చేసిన ఆయా గ్రామాల్లోని ప్రతి 25 కుటుంబాలకు ప్రత్యేకంగా ఒక కోఆర్డినేటర్ ను కూడా నియమించి వారికి రెండేళ్లపాటు జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కోఆర్డినేటర్లు ఆయా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు విధులు నిర్వర్తిస్తారన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు మండల అధికారులను కూడా భాగస్వాములను చేసి ప్రణాళికతో ముందుకెళ్లనున్నట్లు చెప్పారు. సమన్వయకర్తలుగా ఆయా గ్రామాల్లోని మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు ఉంటారని లేదా కుటుంబ సభ్యురాలై ఉండాలని చెప్పారు. 22 నుంచి 40 ఏళ్ల మధ్యలో వయస్సు కలిగి ఉండాలని, కనీసం పదవ తరగతి ఉత్తీర్ణురాలై,గతంలో ఏవైనా ప్రభుత్వ శాఖల్లో రిసోర్స్ పర్సన్లు గా పనిచేసి,ప్రస్తుతం ఖాళీగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన సమన్వయకర్తలు లబ్ధిదారులకు కేవలం సలహాలు మాత్రమే ఇవ్వడం కాక సంబంధిత అంశాలపై ప్రయోగపూర్వకంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మైక్రో ఫైనాన్స్, సేవింగ్స్, క్రెడిట్ నిర్వహణ, తదితర అంశాలపై




కూడా అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. అలాగే సమన్వయకర్తలు తమకు కేటాయించిన ప్రాంతంలో ఉండే ఆయా కుటుంబాల ఇండ్ల సందర్శనలను రికార్డ్ చేయడం, సమావేశాలు, చర్చ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఇన్ క్లూజివ్ ప్రోగ్రాంలో భాగంగా ఐదు ఏళ్ల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడమే కాక ఎంపిక చేసిన ఆయా కుటుంబాలకు ప్రతి ఏడాది ఆర్థికపరమైన ఎదుగుదలకు ఇన్సెంటివ్స్,లోన్స్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద ప్రజల మౌలిక వసతులు, ఆర్థికపరమైన, సామాజిక అవసరాలు బాగుపడేందుకు ఈ కార్యక్రమం తో పాటు ప్రభుత్వ పథకాల పరంగా పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత నూతన పథకంతో గట్టు మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని, పథకాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తమ పూర్తి సహకారాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## క్రీడల వలన మానసిక ఉల్లాసం సాధ్యం



**– ఏఎస్ఐ శంకర్ రెడ్డి**
**– విజేతలకు బహుమతులు అందజేత**

తెలకపల్లి, ఏప్రిల్ 08, (జనం సాక్షి):
క్రీడల వలన మానసిక ఉల్లాసం సాధ్యమని ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని ఏఎస్ఐ శంకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కె ఎల్ ఆర్ గార్డెన్స్‌లో సిఎల్ఆర్ విద్యాసంస్థ మాజీ డైరెక్టర్ ఉంద్యాల నరేందర్ రెడ్డి స్మారకార్థం నిర్వహించిన మండల స్థాయి బ్యాట్మెంటల్ పోటీల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి శివ,రామకృష్ణ ద్వితీయ బహుమతి వెంకటేష్, హరికృష్ణ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ మరియు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమ ంలో నిర్వాహకులు వి. రాజ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. రాజేందర్ రెడ్డి, విజేతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెలు అందజేసిన బ్రాహ్మణపల్లి సర్పంచ్ ఆనంద్

నర్సాపూర్ ఏప్రిల్ 8 (జనం సాక్షి)
నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉట్ల రాణి – శ్రీనివాస్ దంపతుల కూతురు వివాహానికి పుస్తె మెట్టలు గ్రామ సర్పంచ్ ఆనంద్ బుధవారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో జరిగే ఆడబిడ్డ వివాహనికి తన వంతు సహాయంగా పూస్తే మెట్టెలు అందజేస్తునటు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్.



సుధీర్ కుమార్ గౌడ్, ఆంజనేయులు యాదవ్ ఉప సర్పంచ్ యాదగిరి, సాయి కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**- తహసీల్దార్‌కు వినతి**

జడ్చర్ల, ఏప్రిల్ 8 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బదనామోని వెంకటేష్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గౌడుగు నర్సిములు బుధవారం జడ్చర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు మూతపడే పరిస్థితి నెలకొందని, దీనివల్ల 14 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకార మవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేల కోట్ల బడ్జెట్ ఉన్నా, కేవలం 8,000 కోట్ల బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. వెంటనే నిధులు విడుదల చేయకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగేష్, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# ఎలక్ట్రీషన్‌లో ఉత్తమ సేవలకు అవార్డు



జోగిపేట, ఏప్రిల్8( జనం సాక్షి) జోగిపేట మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న జోగిపేట పట్టణానికి చెందిన ఔట్ సోర్సింగ్ ఎలక్ట్రిషన్ ఉద్యోగి గొర్లకాడి వెంకటేశంకు ఉత్తమ సేవలకు అవార్డు దక్కింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం జరిగిన ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ అజయ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డును వెంకటేశం అందుకున్నారు. ఎలక్ట్రిషన్ ఉద్యోగిని అభినందించి ఆరోగ్య శాఖ కమిషనర్ అజయ్ కుమార్ అవార్డును అందించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య ఆసుపత్రిలో 76 మంది ఎలక్ట్రిషన్ ఔట్ సోర్సింగ్ గా విధులు నిర్వహిస్తుండగా, అందులో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్న గొర్లకాడి వెంకటేశంకు ఏకైక వ్యక్తికి ఉత్తమ అవార్డు రావడం గర్వకారణం. ఈ సందర్భంగా ఔట్ సోర్సింగ్ ఎలక్ట్రిషన్ ఉద్యోగి గురించి గొర్లకాడి వెంకటేశం మాట్లాడుతూ ఈ ఉత్తమ పురస్కార అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, వైద్య కమిషనర్ అజయ్ కుమార్ కు, విధుల పట్ల ప్రోత్సహించిన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సౌజన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వెంకటేశం అన్నారు. మరింత బాధ్యతగా ఎలక్ట్రిషన్ లో తన విధులను నిర్వహిస్తానన్నారు.

# మా స్థలం మాకు ఇప్పించాలి...

**-ఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం , మనూర్ ఎమ్మార్వో, కార్యాలయం ముందు**

**బెల్లాపూర్ గ్రామ దళితులు ధర్నా...**

**-మా స్థలం ఇవ్వకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం...**

**ఆర్.పి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలిగే జీవన్....**



నారాయణఖేడ్: ఏప్రిల్ 08 (జనం సాక్షి) రోడ్డు పక్కన నిరుపేద దళితులకు ప్రభుత్వం స్థలం ఇస్తే రోడ్డు పక్కన ఉండకూడదని, మా స్థలం లో బీసీలకు స్థలం ఇచ్చి సెటర్లు నిర్మించుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేయడం ఎంతవరకు న్యాయమని మా స్థలం మాకిప్పించాలని ఆర్ పి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కలిగే జీవన్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మనూరు మండల్ బెల్లాపూర్ గ్రామంలోని దళితులతో కలిసిధర్నా చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలంలోని బెల్లా పూర్ గ్రామం ముప్పుకు గురి కావడంతో 2001 లో రోడ్డు పక్కన అప్పటి ప్రభుత్వం దళితులకు స్థలం ఇవ్వడంతో ఇండ్లు నిర్మించుకొని రోడ్డు ముందు ఉపాధి కోసం షెటర్ల స్థలం ఇచ్చారు. అయితే రోడ్డు పక్కన దళితులు ఉండకూడదని అదే గ్రామంలోని బీసీలకు స్థలం ఇచ్చి ఆ స్థలంలో డబ్బాలతో సెట్టర్లను నిర్మించుకున్నారన్నారు. బెల్లా పూర్ గ్రమం రోడ్డు పక్కన దళితులు కొంతమంది కలిసి సర్వే నంబర్ 31 లో 1 ఎకరం 20 గుంటల భూమిలో రోడ్డు పక్కన ఉపాధి కోసం కట్టెలను పాతి కబ్జా లో ఉన్నప్పటికీ, 10 సంవత్సరాల క్రితం మా స్థలంలో గ్రామానికి చెందిన కొంతమంది మాజీ సర్పంచ్ ఒక్కొక్కరి వద్ద డబ్బులు తీసుకుని 20 మంది అదే స్థలంలో సెట్టర్లు నిర్మించుకున్నారు. అప్పటి ఎమ్మార్వో 2022 లో సర్టిఫికెట్లు అందజేశారన్నారు. అసలే నిరుపేద కుటుంబమని ఉపాధి కోసం స్థలం ఉంచుకుంటే కబ్జా చేసుకుని డబ్బుల సెటర్లను నిర్మించుకున్నారని మా స్థలము మాకు ఇప్పించాలని గ్రామంలోని ఎస్సీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సలోమన్, జమ్మికుంట జయరాజ్, గ్రామస్తులు జుంజురు దేవదాస్, జుంజుర్ ఏసయ్య, ఎడ్ల పెంటయ్య, చీకటి నరసయ్య, యాకోబు బంది విజయ్ కుమార్, చీకుర్తి తేజమ్మ, అలిగే కమలమ్మ, జుంజుర్ శాంతమ్మ, ఎడ్ల రెబికమ్మ 50 మంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం సురక్షితం : జిల్లా కలెక్టర్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 8 జనంసాక్షి

తల్లి పాలు మాత్రమే శిశువులకు అవసరమైన పోషకాలు అందించడంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని, కాబట్టి నవజాత శిశువులకు మొదటి రెండేళ్ల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం నర్సింగాయిపల్లిలోని మదర్ ఒ చైల్డ్ హాస్పిటల్(ఎంసీహెచ్)లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా "సురక్షిత మాతృత్వ దినోత్సవం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై గర్భిణీలకు, తల్లులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అప్పుడే పుట్టిన శిశువులకు మొదటి ఆరు నెలలు నుంచి రెండేళ్ల వరకు పూర్తిగా తల్లి పాలను ఇవ్వాలని, అది శిశువు ఆరోగ్యానికి అత్యంత అవసరమని తెలిపారు. తల్లి పాలు శిశువుకు అవసరమైన పోషకాలు అందించడంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని చెప్పారు. బిడ్డకు తల్లిపాల ప్రాధాన్యత విషయంలో



ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలో మాతా శిశు మరణాలు చోటు చేసుకోకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో మాతా శిశు మరణాలపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాలు చోటు చేసుకోకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీల్లో రక్తహీనత ఉన్న వారిని గుర్తించే వారికి ముందస్తుగా పోషకాహారం అందించి, ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, చట్ట విరుద్ధంగా ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాసులు, ఇతర వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి

**– అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు**

టేక్మాల్, ఏప్రిల్ 8 (జనం సాక్షి) : రోడ్డు ప్రమాదాల పట్ల వాహన చోదకులు జాగ్రత్తలు వహించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సూచించారు. టేక్మాల్ మండల పరిధిలోని సాలోజి పల్లి గ్రామంలో బుధవారం టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్, శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదాల పట్ల ట్రాక్టర్ యజమానులుకు డ్రైవర్లుకు అవగాహన కలిగించారు. వాహనాలకు డాక్యుమెంట్లు కలిగి ఉండాలని, ట్రాక్టర్లకు అమర్చే ట్రాలీలకు వెనుక వైపున రేడియం స్టిక్కర్ లు అతికించి ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలన్నారు. అధిక లోడుతో వాహనాలు నడుపారాదనీ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించిన, అక్రమ రవాణాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేత



నంగునూరు, ఏప్రిల్ 8 (జనం సాక్షి)

నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఏఎం సి డైరెక్టర్ పిడిశెట్టి ప్రభాకర్ పరీక్ష ఫ్యాడులు, పెన్నులు అందజేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేస్తుంది. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని కృషి చేస్తుంది. సిద్దిపేటనియోజకవర్గంలో ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్ని పాఠశాలలకు, నియోజకవర్గ అభివృద్ధి కి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాల హెచ్ఎం రామరాజు పాఠశాలఉపాధ్యాయులు, గ్రామ నాయకులు లింగంపల్లి భాస్కర్ మహారాజ్, పోతురాజు కనకరాజు, లింగంపల్లి యాదగిరి, పోతరాజు మనోజ్, లింగంపల్లి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ ఆదాయం రూ.6,80,883

బెజ్జంకి,ఏప్రిల్ 08,(జనం సాక్షి): మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన బ్రహ్మోత్సవాల సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం అధికారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలు,బహిరంగ వేలం ద్వారా ఆలయానికి గణనీయమైన ఆదాయం సమకూరింది.దేవాలయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం,బహిరంగ వేలం ద్వారా రూ.11,98,500,హుండీ కానుకల ద్వారా రూ.6,80,883లభించగా,మొత్తం ఆదాయం రూ.18,79,383గా సమకూరిందని తెలియజేశారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి,ఆలయ ఈఓ కె.శ్రీధర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్(పెద్దన్న),ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్,పాలకవర్గ సభ్యులు గుబిరే చంద్రయ్య,పొట్లపల్లి ప్రభాకర్,బర్ల రాజయ్య,బెజుగం ప్రసాద్,జయ శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ దుమాల మహేష్,వార్డు సభ్యులు లోనే నర్సింగరావు,ఐలేని నర్సింహారెడ్డి,తిప్పరపు మహేష్,ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన్ చారి,జూనియర్ అసిస్టెంట్ శ్రీమతి సునీత,ఆలయ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళా భక్తులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.



# సురక్షిత మాతృత్వంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి, టౌన్‌ఏప్రిల్ 08 (జనం సాక్షి) సురక్షిత మాతృత్వంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశం , వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ,సేఫ్ మదర్ డే, కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సి-సెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, తల్లి--బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రసవాలు, తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్‌ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి--బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

## విద్యార్థుల వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం




నారాయణఖేడ్: ఏప్రిల్ 08 (జనం సాక్షి) కె ఎల్ ఆర్ ట్రస్ట్ సౌజన్యంతో, న్యూ ఏజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని బుధవారం నెక్సస్ టెక్నో స్కూల్‌లో విద్యార్థుల కోసం వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జీవిత లక్ష్య నిర్దేశం, జీవన నైపుణ్యాలు, విలువలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, మానసిక వికాసం వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించారు. ముఖ్యంగా స్ట్రెస్, టెన్షన్, ఆంగ్జైటీ నియంత్రణతో పాటు ఏకాగ్రత (కాన్సంట్రేషన్) పెంపొందించే పద్ధతులపై ట్రైనర్లు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్ చారి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ విద్యలో ప్రతిభ కనబర్చాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ట్రైనర్స్‌గా నవీన్ కుమార్ (మోటివేషనల్ స్పీకర్) శ్రవణ్ (లైఫ్ స్కిల్స్ ట్రైనర్), మనోజ్ కుమార్ (క్లినికల్ సైకాలజిస్ట్) పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

## నేపాల్ పర్యటనలో రుద్ర పరిషద్ సభ్యులు

పెద్ద శంకరంపేట : ఏప్రిల్ 8 (జనం సాక్షి) శ్రీ గురు మదనానంద బ్రాహ్మణ సేవా రుద్ర పరిషద్ ఆందోల్ ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యం లో లోక కళ్యాణార్థశీ 12 రోజుల పాటు నేపాల్ దేశ రాజధాని కాట్మండు లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలు శ్రీ ముక్తినారాయణ ఆలయం మరియు శ్రీ పశుపతి నాథ్ శివాలయంలో ప్రత్యేక పూజలు రుద్రాభిషేకములు , లలిత, విష్ణు, సహస్ర నామా పారాయణాలు, అన్నదానములు, నిర్వహించడం జరిగింది. పరిషద్ కన్వీనర్ గుడి చంద్ర శేఖర్ ఆధ్వర్యం లో వేద బ్రాహ్మణుల మంత్రముల పారాయణం తో ఆలయ పరిసరాలు మారుమ్రోగినవి. ఇ ప్రజాహిత కార్యక్రమం లో గుడి, రాఘవేంద్రాచారి, ధనుంజయ , డాక్టర్ జోషి, శేషాద్రి, ప్రముఖ వేద పండితులు గుడి. శ్రీనాథ్,రిటైర్డ్ యం. పి. డి. ఓ, దేశాయ్,రమేష్ బాబు, శాస్త్రుల్లా. రామేశ్వర్ శర్మ, నారాయణఖేడ్ తాలూకా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు భక్షి.రవీందర్ రావు. తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీజన్స్‌లను ఉద్యగులుగా గుర్తించాలి

మెదక్ ఏప్రిల్ 8 (జనం సాక్షి ) రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిజన్స్ ను ఉద్యగులుగా గుర్తుంచాలని చైర్మన్ బి ఎన్ స్వామి డిమాండ్ చేశారు.టివిఏఈ జెఏసి ఆర్టిజన్స్ సమ్మె దిశలో వున్నారని అన్నారు.

రాష్ట్రములోని విద్యుత్ శాఖలో సుమారు 20 సంవత్సరల నుండి దాదాపు 23 వేల మంది విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్లు (కళాకారులు) కార్మికులు ఎన్నటికైనా విద్యుత్ సంస్థలో పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తింపు వస్తుందని ఎంతో ఆశతో చాలీచాలని వేతనాలతో అర్జిజన్ లకు ఏళ్ళు తరబడి విధులు నిర్వహిస్తున్నారు అని తెలుపుతూ కార్మికుల యొక్క ప్రధాన సమస్యలు అయినాతెలంగాణ విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్ కార్మికులకు అందరికి కూడా కన్వర్షన్ కావాలని తెలిపారు.

ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలి విద్యుత్ సంస్థలో 04-12-2016కు ముందు అన్ని అర్హతలు ఉండి ఆర్టిజన్లుగా గుర్తించని వారందరినీ ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.టీజీ ఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్ కంపెనీలో పరిధిలో పనిచేస్తున్న ఆన్ మన్ కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగావిద్యుత్ సంస్థలో మీటర్ రీడలో ఎస్ పి ఎన్ పి ఏ గార్డెన్ సెక్యూరిటీ ఏపీ టీఎస్ విజిలెన్స్ తదితర విభాగాలలో పనిచేస్తున్న వారందరికీ జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు 30 రోజుల పని వర్తింపజేయాలని తెలిపారు.

## పాలెంగ్రామానికి ఘన కీర్తి తెచ్చిన మహనీయుడు పాలెం సుబ్బయ్య : ఆచార్య వెలుదండ నిత్యానందరావు

బిజినపల్లి.జనం సాక్షి.ఏప్రిల్.8. మండలం పాలెం గ్రామానికి చెందిన మహనీయుడు పాలెం సుబ్బయ్య సేవలు గ్రామానికి అపారమైన కీర్తిని తీసుకువచ్చాయని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు పేర్కొన్నారు.

పాలెం సుబ్బయ్య శతజయంతి ఉత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల సౌజన్యంతో పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఒకరోజు జాతీయ కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు.తెలుగు, సంస్కృత విభాగాలు, ఐక్యూఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతీయ కార్యశాలకు కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు అధ్యక్షత వహించారు. ఆచార్య నిత్యానందరావు మాట్లాడుతూ అధ్యాపకులు, విద్యార్థుల మధ్య సంస్కారపూర్వకమైన అనుబంధం నెలకొంటేనే విద్యార్థులు సమగ్రంగా విద్యను అభ్యసించగలరని తెలిపారు. పాలెం సుబ్బయ్య వంటి మహనీయుల జీవితాలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానాచార్యులు అలేటి మోహన్ రెడ్డి పాల్గొని పాలెం సుబ్బయ్య విద్యా సేవలను స్మరించారు. ప్రధాన వక్తలుగా పాలెం దేవస్థానం చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు గాడి సురేందర్ పాల్గొని పాలెం సుబ్బయ్య వ్యక్తిత్వం, సామాజిక చైతన్యం, విద్యా అభివృద్ధికి చేసిన విశేష కృషిని వివరించారు. ఆయన సేవల ఫలితంగా పాలెం గ్రామం విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని వారు పేర్కొన్నారు. ఈ జాతీయ కార్యశాలకు ఆన్లైన్ ద్వారా 36 మంది, ప్రత్యక్షంగా 116 మంది పాల్గొనగా, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు మరియు సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. పాలెం సుబ్బయ్య శతజయంతి ఉత్సవాల భాగంగా నిర్వహించిన ఈ జాతీయ కార్యశాల విజయవంతంగా సాగి పాలెం గ్రామానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందని నిర్వాహకులు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. సుష్మ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డా. నాగరాజు, శివ దొడ్ల, డా. రాధా కుమారి, డా. స్వప్న, డా. నాగలింగం, వెంకటేష్ పాల్గొన్నారు. కార్యశాల కన్వీనర్ జి. రమేష్, కో-కన్వీనర్లు ప్రవళిత, మహేశ్వర్ జి., యాదగిరి, నరసింహ, మనోజ్ కుమార్, ప్రకాష్, రాములు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.



## పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధికి దిశగా ముందుకు సాగాలి



మహమ్మదాబాద్,ఏప్రిల్ 8 జనంసాక్షి : పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి ముందుకు సాగాలని, జూలపల్లి సర్పంచ్,పద్మమ్మ అన్నారు. బుధ వారం నాడు ఓ పార్కకు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా, ఆమె మీడియాతో మాట్లాడుతూ, జూలపల్లి గ్రామ ప్రజలు నాకు ఓట్లు వేసి గెలిపిం చారు. ఇచ్చిన హామీలను ఒకటొ ఒకటిగా, నెరవేరస్తూ అభివృద్ధి పనులతో, ముందుకు సాగిస్తా.గ్రామంలో ఎలాంటి కక్ష సాధింపులు లేకుండా గ్రామస్తులు ప్రతిపక్ష నాయకులు పార్టీలకు అతీతంగా సహకరిస్తే.మనం అందరం కలిసి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు.

## అమీన్‌పూర్‌లో విజిలెన్స్ తనిఖీలు

అమీన్పూర్, ఏప్రిల్ 8 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బుధవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. కార్యాలయ సిబ్బంది హాజరు పట్టికలు, అకౌంట్స్ వివరాలు, టౌన్ ప్లానింగ్ అనుమతుల ఫైల్స్‌ను అధికారులు తనిఖీ చేస్తున్నారు. పరిపాలనా వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.



# నాడు మెచ్చారు - నేడు వ్యతిరేకిస్తున్నారు



**- దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి**

**- అఖిలపక్ష ముసుగులో బీఆర్ఎస్ నాయకుల దొంగ దీక్షలు**

**- రిజర్వాయర్ ప్రతిపాధన పై చెలరేగుతున్న రాజకీయ దుమారం**

**- విలేకరుల సమావేశంలో ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు సత్య శీలా రెడ్డి**

రేవల్లి, ఏప్రిల్ 09 (జనంసాక్షి)

నాడు గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణ కోసం సర్వేలు చేసిన వాళ్ళు గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించ తలపెట్టిన గత బిఆర్ఎస్ పార్టీ నేడు రిజర్వాయర్ను నిర్మించోద్దంటూ అమాయకమైన ప్రజలతో ధర్నాలు చేస్తూ తెరచాటు రాజకీయాలు చేస్తుందని గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య శీలా రెడ్డి, పందెం సుఖేందర్ రెడ్డి విమర్శించారు. నాడు నచ్చినా, మెచ్చిన గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడం మీ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని వారు విమర్శించారు. బుధవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి గోపాల్ పేట్, రేవల్లి, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ లో ఉన్న నీటిని ఎత్తిపోసుకోవడానికి మనకు ఆన్లైన్ రిజర్వాయర్లు అవసరమని గొల్లపల్లి-చీర్కపల్లి గ్రామాల మధ్యన గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 21/10/2016 రోజున సర్వే నిర్వహించిన గత పాలకులు వారికి స్వలాభం చేకూరకపోవడంతో నేడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుకేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్నదమ్ముడిలా సేవ చేస్తున్న ఎమ్మెల్యేని పట్టుకొని నానా మాటలు అంటున్నారని పార్టీ కార్యకర్తలను కించపరుస్తున్నారని అయినా హుందాగా మౌనంగా ఉంటున్నామని మేము చేతగాని వారిమి కాదని ఎమ్మెల్యే ఆదేశాల మేరకే మౌనంగా ఉంటున్నామని అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు మేఘన్న అభయ హస్తం ద్వారా 5000/- రూపాయలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారికి అన్నలా అక్కాచెల్లెళ్లకు కొత్త బట్టలు తీసుకెళ్తుంటే వారు మంచి మనసుతో దీవిస్తున్నారని అన్నారు. ఆ పార్టీలో ఉన్న దొంగలు వట్టి వెధవలని దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి ఆనాడు సర్వే చేస్తుంటే సన్నాసుల్లా చూస్తూ నిలుచొని నాడు చప్పట్లు కొట్టారని అన్నారు. ఏదుల గ్రామ సర్పంచ్ పరుశురాములు మాట్లాడుతూ ఏదుల ప్రాజెక్టు నిర్మించినప్పుడు మా గ్రామ ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా వ్యవసాయం చేసుకొని ప్రజలు బాగుపడతారని ఉద్దేశంతో వారిని ఒప్పించి మీరు ఇచ్చిన హామీలను నమ్మి మోసపో యామన్నారు. చీరకపల్లి గ్రామ

సర్పంచ్ రవి మాట్లాడుతూ.....

గొల్లపల్లి గ్రామ శివారులో చేస్తున్న దీక్ష అఖిలపక్ష దీక్షనా అని ప్రశ్నించారు. అఖిలపక్ష వేదిక అని దొంగ దీక్ష చేస్తూ ప్రజలను మోసం చేస్తూ ఆ ముసుగులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దీక్ష చేస్తున్నారని అన్నారు. బండరాయపాకుల గ్రామం ఏదుల ప్రాజెక్టులో భూములు కోల్పోయినప్పుడు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించక చనిపోయిన వ్యక్తి దహన కార్యక్రమాలు కూడా ఇల్లు లేక స్కూల్ దగ్గర నిర్వహించామని ఆ సమయంలో వారి ఆవేదన చెప్పలేమని వారికి ఇప్పటివరకు న్యాయం జరగలేదని అన్నారు. చీర్కపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్ల రాములు ప్రభుత్వం కేటాయించిన ప్లాటుకు పదివేల రూపాయలు వసూలు చేసి గ్రామంలో ఫ్లాట్లు ఇచ్చారని, సర్వేనెంబర్ 76/12 లో రెండు ఎకరాలు ఆయన బినామీలకు ఇంకా కొంతమందికి దొంగ పట్టాలు చేశాడని అన్నారు.

ఈ కార్యక్రమంలో సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల వాడల పర్వతాలు, ఏదుల మండల నాయకులు సుఖేందర్ రెడ్డి, సత్య రెడ్డి, జయపాల్ రెడ్డి, ఏదుల సర్పంచ్ పరశు రాములు, చీర్కపల్లి సర్పంచ్ రవి, గొల్లపల్లి సర్పంచ్ సంతోషమ్మ కృష్ణయ్య, జానకి రాములు, వెంకట స్వామి, జమ్మి మల్లేష్, జూపల్లి భాస్కర్ రావు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోలు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 8 జనంసాక్షి

ఈ రబీ సీజన్లో వనపర్తి జిల్లాలో దాదాపు 3.75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అందులో గృహవసరాలు ఇతరత్రా పోను 2.70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని మొత్తం ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం జిల్లా పౌర సరఫరాల అధికారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో వ్యవసాయ మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహకార సంఘాల సీఈవోలు ఈ.పి.యం లతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమావేశం నిర్వహించగా అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహిం చేందుకు ఈసారి 414 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో ఐకెపి సిబ్బందికి 192 కేంద్రాలు పిఎసిఎస్ సంఘాలకు 214 మెప్మా కు 8 వరి కొనుగోలు కేంద్రాలు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి ఇంచార్జీకి డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను ఎలా వినియోగించాలో తెలిసి ఉండాలని, సన్న రకం వరి ధాన్యానికి, దొడ్డు రకానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పి.డి. డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి బి. రాణి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి విజయ భాస్కర్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, సహకార సంఘం సి.ఈ.ఓలు పాల్గొన్నారు.






# మట్టిలో మెరిసిన క్రీడా మాణిక్యం

**జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఎనిమిదో తరగతి విద్యార్థిని అర్చన**

**14 ఏళ్ల లోపు బాలిక జట్టుకు ఎంపికైన గట్లమల్యాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని**

నంగునూరు, ఏప్రిల్ 8 (జనం సాక్షి )

అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే అభిరుచి కలిగిన రంగంలో విజయం సాధించడం కష్టమేమీ కాదు. సంకల్ప బలానికి సరైన శిక్షణ తోడైతే అసాధారణ విజయం లభిస్తుంది. పాఠశాలలో సరైన శిక్షణ లభించడంతో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బానోతు అర్చన ఎనిమిదవ తరగతిలోనే జాతీయ క్రీడా పోటీలకు ఎంపికై చరిత్ర సృష్టించింది. మారుమూల గిరిజన తండాలో పుట్టి గట్లమల్యాల మట్టి మైదానంలో రాటు దేలిన ఈ క్రీడా కిరణం బి.అర్చన ఎస్.జి.ఎఫ్.ఐ క్రీడల్లో భాగంగా జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికై ప్రతిభ కనబరిచింది. సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం నందారం పంచాయతీ పరిధిలోని పూసల తాండకు చెందిన నిరుపేద గిరిజన రైతు కుటుంబానికి చెందిన బానోతు తిరుపతి, జ్యోతి దంపతుల కూతురు అర్చన ఐదో తరగతి వరకు తండాలో చదివిన తమ గ్రామానికి సమీపంలోని నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరితర్గతిలో చేరింది. అక్కడే ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఉండి చదును కొనసాగిస్తూ ప్రస్తుతం ఎనిమిద తరగతి చదువుతోంది.ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతి పొంది రెండేళ్ల కిందట గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ క్రీడల పట్ల అర్చనకు ఉన్న ఆసక్తిని గుర్తించారు. దీంతో సాఫ్ట్ బాల్ క్రీడలో మెళకువలు నేర్పించారు. ప్రతి రోజు సాఫ్ట్ బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చారు. వ్యాయామ ఉపాధ్యాయుని శిక్షణకు తోడు పట్టుదల, క్రమ శిక్షణలతో సాఫ్ట్ బాల్ క్రీడలో మెళకువలు పాటిస్తూ పాఠశాల, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభతో సాగిన అర్చన ప్రయాణం జాతీయ స్థాయికి చేరింది. గత నెల ఏడవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు మహబూబాబాద్ లో ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో 14 ఏళ్ల లోపు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో అర్చన ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొని సాఫ్ట్ బాల్ క్రీడ ఆడింది. అర్చన చూపిన ప్రతిభతో ఉమ్మడి మెదక్ జిల్లా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించింది. దీంతో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయింది. ఈ నెల ఏప్రిల్ 16 వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడ పోటీల్లో తెలంగాణ తరపున అర్చన ఆడుతుంది. తమ ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని బానోతు అర్చన ఎస్జీఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్, ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ. క్రీడా పోటీలకు ఎంపికైన అర్చనను, అర్చనకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు దర్శనాల రాజ్ కుమార్ ను గట్లమల్యాల సర్పంచి ఇంగ నరేశ్, ఉప సర్పంచి తిప్పని శ్రీను, గట్లమల్యాల సాంఘిక సంక్షేమ బాలిక వసతి గృహం వార్డెన్ మాధవి, గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా అర్చన మాట్లాడుతూ ఎనిమిదవ తరగతిలోనే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, కోచ్ దర్శనాల రాజ్ కుమార్ సాఫ్ట్ బాల్ క్రీడలో ఇచ్చిన శిక్షణ, నేర్పిన మెళకువల వల్లనే రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ సాధ్యమైందన్నారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని అర్చన పేర్కొంది.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయూబ్ పాషాకు సన్మానం



ఉర్కొండ ఏప్రిల్ 08, (జనం సాక్షి) : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయూబ్ పాషాకు మండల కేంద్రంలోని డిఎన్ఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి , మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేష్ నాయక్, ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలె రాజు, సర్పంచులు రుక్మా రెడ్డి, మహేష్, బంగారు, శైలజ శ్రీశైలం, అంజమ్మ హనుమంతు, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ, నాయకులు అబ్దుల్ సమి, గోపాల్, వహీద్, మనోహర్ రెడ్డి, ఖాజా మైనోద్దీన్, శేరిబాబా, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, రాజు, శ్రీశైలం, అడ్వకేట్ సత్యనారాయణ, మ్యాకల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## వ్యాక్సిన్ వేయించుకోండి క్యాన్సర్లు దూరం చేయండి : మండల వైద్యాధికారి డాక్టర్



వీపనగండ్ల, ఏప్రిల్ 9 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్ పి వి సెర్వికల్ క్యాన్సర్ వ్యాధి నిరోధక వాక్సిన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వైద్యా ధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలలోపు బాలికలు ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వలన క్యాన్సర్ బారి నుండి తప్పించుకోవచ్చు అని అన్నారు. 14 సంవత్సరాల లోపు బాలికలు తప్పకుండా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్వతమ్మ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు టీకాల పంపిణీ



ఉర్కొండ ఏప్రిల్ 08, (జనం సాక్షి) : మండలపరిధిలోని నర్సంపల్లి గ్రామంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధిని నివారించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ పులిమామిడి శైలజశ్రీశైలం,వైద్యాధికారి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో రైతులు తమ పశువులను తీసుకొచ్చి వ్యాక్సినేషన్ టీకాలు వేయించుకున్నారు. గ్రామ సర్పంచ్ శైలజ శ్రీశైలం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు చెదురుపల్లి విజయ్ కుమార్ ,మామిడి లక్ష్మీ, గ్రామ సీనియర్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి ,రామ్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి , శ్రీను, కృష్ణయ్య, చిన్న, యాదయ్య, కమల, పశు వైద్య సిబ్బంది గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా



తూప్రాన్ ఏప్రిల్ 8 (జనం సాక్షి): మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులు తనిఖీలో పట్టుబడిన చైతన్య అనే వ్యక్తి కి మెదక్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి సాయి ప్రభాకర్ 10వేల రూపాయలు జరిమానా విధించినట్లు తూప్రాన్ 2 ఎస్ఐ యాదగిరి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడుతే జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు. ప్రతి వాహనదారుడు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు.

# ప్రతిపక్షాలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

**- చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య**



చేర్యాల (జనంసాక్షి) ఎప్రిల్ 08 : రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్నలను దళారులకు విక్రయించకుండా వ్యవసాయ మార్కెట్ లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సజావుగా సాగుతున్న కొనుగోళ్లను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నాయని విమర్శించారు. రైతుల గురించి ప్రతిపక్షాలకు మాట్లాడిన నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మిల్లుల్లో స్థలం కొరత, ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ఇబ్బంది, హమాలీలు, ఆపరేటర్లు, కూలీల కొరత ఉన్నా.. అన్నింటినీ అధిగమిస్తూ అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలున్నాయని, రైతులెవ్వరూ ఆందోళన చెందొద్దని కోరారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రతిపక్షాలు తట్టుకోలేక రాద్దాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డును అందించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను అందిస్తున్నామని అదేవిధంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో రెండో విడతలు మరింత మంది ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు.

# పెన్షనర్ల మరణాలకు కారణమైన పాలకులను కఠినంగా శిక్షించాలి



గద్వాల నడిగడ్డ,మార్చి 8 (జనం సాక్షి) నాలుగు దశాబ్దాలుపైగా అనగా దాదాపు సగం జీవిత కాలం ప్రజాస్వామిక పాలనా ఫలితాలను దేశ ప్రజలకూ వారి బిడ్డలకూ అందించడంలో తలమునకలై అలసిన దేహాలతో ఇళ్లకు పరిమితమై పెన్షన్ డబ్బులే ఏకైక ఆధారవై బతుకులెళ్ల దీస్తున్న దైన్యం విశ్రాంత ఉద్యోగులదని,వారి యోగక్షేమాలు చూడాల్సిన ప్రభుత్వ పెద్దలు కసాయి వాడికన్నా నికృష్టంగా వీళ్ళను వేపుకుతినడంలో పోటీపడే దౌర్భాగ్యం నశించవలసిందేనని,న్యాయంగా హక్కుగా రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలు అటుంచి తమ జీవితకాలం నెలనెలా దాచుకున్న సేవింగ్ డబ్బులు కూడా దారిమళ్లించి పెన్షనర్ల గోసను వినోదంగా తిలకిస్తున్న కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రపంచంలోనే అతి గొప్పదిగా కీర్తింపబడుతున్న భారత రాజ్యాంగ విలువల్ని అతిక్రమించడం క్షమించరాని నేరం అని,పెన్షనర్ల మధ్య విభజన సృష్టించి 1979 మార్చి నాటికి సర్వీస్ లో వున్న వారికే ఆర్థిక ప్రయోజనాలు వర్తిస్తాయని ఆనాటి కేంద్ర పాలకులు చేసిన దుర్మార్గమైన చట్టాన్ని డీ. ఎస్. నకారా సుప్రీం కోర్టులో సవాలుచేసి 1982 డిసెంబర్ 17 న ఆర్టికల్స్ 32,14 ల రక్షణలతో కూడిన పెన్షనర్ల హక్కులను స్థిరపరిచే చారిత్రా త్మక తీర్పును సాధించిన మహనుభావుడి జన్మదినమైన ఏప్రిల్ 8 దేశవ్యాపిత పెన్షనర్ల హక్కుల దినంగా స్థిరపడిందనీ,ఆనాడు సుప్రీంకోర్టు రద్దుచేసిన 1979 లాంటి దుర్మార్గ చట్టాన్ని ఇప్పటి బీజేపీ కేంద్ర పాలకులు మార్చ్ 2025 ముందు రిటైర్డ్ అయిన పెన్షనర్లకు కాలానుగుణంగా పెరిగే ఆర్థిక ప్రయోజనాలు ఏవీ వర్తించవని మరోసారి రాజ్యాంగ సహజ హక్కుల ఉల్లంఘనకు నిస్సిగ్గుగా సిద్ధపడుతూ గత సంవత్సరం మార్చ్ లో మరో దుష్ట చట్టాన్ని చేసారు. డిఫెన్స్ సివిల్ సర్వీసులో ఉన్నతాధికారిగా సేవలందించి పెన్షనర్ల హక్కుల సాధకుడిగా నిలిచిన డీ ఎస్ నకారా గారి స్ఫూర్తి తో పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సమైక్య పోరాటాలకు సిద్ధం కావడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎండీ. ఇక్బాల్ పాషా, గద్వాల జిల్లా శాఖ అధ్యక్షులు అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్ లు అన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 8(జనం సాక్షి):ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిఎస్పి నల్ల పు లింగయ్య ,2024 లో 34, 2025 లో 24 ఈ సంవత్సరం ఇప్పటిదాకా 10 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, గత నెలలోనే 4 కేసులు నమోదైనట్లు వివరించారు. ఆయా కేసులు ప్రధానంగా భూ వివాదాల పైనే అవుతున్నాయన్నారు. అనంతరం ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడు తూ.. ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. కానీ గ్రామస్థాయిలోనే ఫిర్యాదులు రాకుండా అక్కడే పరిష్కారం చేసుకుంటున్నట్లు తెలుస్తోందన్నారు. అకౌంట్ డీటైల్స్ లేనందున ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతోందని సీ సెక్షన్ అధికారిని జయసుధ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ/ ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఖలీల్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, ఏ ఎస్ డబ్లు ఓ పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది

**– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 8 (జనం సాక్షి): గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణ ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య, ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఎంఎ సూపరిండెంట్ సునీత, డిసిహెచ్ఎస్ శివదయాల్ హెల్త్ డిపార్ట్మెంట్ సీ ప్రొఫెసర్ నియర్ గైనకాలజిస్ట్ రాజేశ్వరి, ప్రియ దర్శిని డాక్టర్ సృజన , డి. డబ్ల్యు. ఓ హేమ భార్గవి జడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివ దయాల్.,ప్రొఫెసర్లు తల్లి ప్రాముఖ్యతపై మాట్లాడి, తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం, సమయానుకూల వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవంపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాదని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. వివాహానికి ముందు, తర్వాత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ద్వారా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ




కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించు కోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ , డిప్యూటీ డిఎంహెచ్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత ముత్యం ప్రవీణ్ మృతి

## - కొల్చారంలో తీవ్ర విషాదఛాయలు

మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 8 (జనం సాక్షి): మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మెదక్ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ఉద్యోగి ముత్యం ప్రవీణ్ (42) ఆకస్మిక మరణం మండలంలో తీవ్ర విషాదా న్ని నింపింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నఆయన, హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. ప్రవీణ్ మరణవార్త తెలియగానే కొల్చారం గ్రామంతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మండల వ్యాప్తంగా నివాళులు అర్పించారు.






## నర్మెటలో ఘనంగా హిందూ సమ్మేళనం



నంగనూరు, ఏప్రిల్ 8,(జనం సాక్షి )
నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో బుధవారం రోజున నర్మెట ఉప మండల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దత్తక్షేత్రం రాంపూర్ వ్యవస్థాపకులు శ్రీపాద శర్మ, తెలంగాణ ప్రాంత సామాజిక సద్భావన సంయోజకులు నల్లన్ చక్రవర్తుల రామకృష్ణ, అఖిలభారత హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గ ప్రసాద్, మహిళా మూర్తి, నర్మెట్ట గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు అనంత రాజయ్య, ఉపాధ్యక్షుడు సాధనబోయిన రాజేందర్, కోశాధికారి బండోజు రాజ్ చారి, సహాయ కార్యదర్శి వెంకట కృష్ణారెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు, బిజెపి నర్మెట్ట గ్రామ శాఖ అధ్యక్షుడు సింహ కిషోర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందు సంస్కృతి సాంప్రదాయాలు పలు అంశాల పైన ప్రసంగించడం జరిగింది హిందూ ఉత్సవ సమితిలో అధిక సంఖ్యలో హిందువులు పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

## అవని పత్రిక ఎడిటర్ కూతురు రాజిరెడ్డిని పరామర్శించిన పలువురు ప్రముఖులు



సిద్దిపేట, ఏప్రిల్ 8( జనం సాక్షి ) అవని దిన పత్రిక సంపాదకుడు, సీనియర్ జర్నలిస్ట్ కూతురు రాజిరెడ్డి, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సుశీలారెడ్డి లనుఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, టీఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ మాజీ ఛైర్మన్ దేవీ ప్రసాద్,డిజిటల్ మీడియా మాజీ చైర్మన్ దిలీప్ కొంతం, ప్రముఖ రచయిత్రి, సినీ నటి స్వర్ణ కిలారి, బీ ఆర్ ఎస్ మహిళా నేతలు బూర విజయ, నందాదేవి, తడిసిన ఉమాదేవి బుధవారం పరామర్శించారు. గత శుక్రవారం కూతురు రాజిరెడ్డి తల్లి కూతురు మల్లవ్వ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వారు బుధవారం సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని రాజిరెడ్డి నివాసానికి వెళ్లి కూతురు రాజిరెడ్డితో పాటు ఆయన సోదరి, బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నేత సుశీలా రెడ్డి లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మల్లవ్వ మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా కూతురు మల్లవ్వ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

## సభకు న్యాయస్థానం అనుమతి శుభపరిణామం

– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి, ఏప్రిల్ 8, జనం సాక్షి : సభకు న్యాయస్థానం అనుమతి ఇవ్వడం శుభపరిణామం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం పత్రికా సమావేశములో సభకు న్యాయస్థానం అనుమతి ఇవ్వడం నాయకులకు,అధికారులకు చెంప పెట్టు అని పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. ఎదుల రిజర్వాయర్ ప్రతిపాదన జరగక ముందు తాము గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన చేసాను.ఎదుల రిజర్వాయర్ నిర్మాణం తర్వాత గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకున్నాం అన్నారు. గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,జగదీశ్వర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,మాణిక్యం, వనం.రాములు,వేణు యాదవ్,రఘువర్ధన్ రెడ్డి,దొడ్ల.రాములు,నాగన్న యాదవ్, వెంకట్ సాగర్,సూర్య వశం.గిరి, చిట్యాల.రాము,హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్,సయ్యద్. జెమిల్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మేటివ్ అసెస్మెంట్ -2 పరీక్షలు ప్రారంభం

మెదక్, ఏప్రిల్ 8 (జనం సాక్షి):
రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ , పాఠశాలలో ఒకటి నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్ -2 ( వార్షిక పరీక్షలు) 6 నుండి.9 వ తరగతి విద్యార్థులకు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్ -2 పరీక్షలు రేపటి నుండి ప్రారంభమవుతున్నట్లు జిల్లా విద్యాధికారి తెలిపారు.

## గద్వాల జిల్లాలో ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వాహకం

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 8 (జనంసాక్షి)
ప్రభుత్వ ఆదేశాలు వర్తించవు మారూటే సపరేట్,అంటూ ప్రైవేట్ పాఠశాలల దుర్వినియోగం,ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హలీంపాషా డిమాండ్ చేశారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి సిలబస్ బోధించడం జరుగుతుందని, 9వ తరగతి పరీక్షల బదులు 10వ తరగతి ప్రశ్నాపత్రాలతో పరీక్షలు నిర్వహిస్తున్నారని, విద్యార్థులపై తీవ్రమైన మానసిక ఒత్తిడి పెంచడం ఇది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకర చర్య పాఠశాలలు తమ పేరును పెంచుకోవాలనే ఉద్దేశంతో విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థులకు ఏ పరీక్ష రాస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. వెంటనే ఈ అక్రమాలను ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలిసంబంధిత డీఈఓ,ఎంఈఓ అధికారులను సస్పెండ్ చేయాలి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు హలీంపాషా డిమాండ్ చేస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత

ఊర్కొండ ఏప్రిల్ 08, (జనం సాక్షి)
అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక వరమని మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అన్నారు. ఊర్కొండ మండలం జకినాలపల్లి గ్రామనికి చెందిన కంభంపాటి లింగమయ్య చాల రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మూడూలక్షల 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసిని మంజూరు చేయగా మాజి సర్పంచ్ అనిల్ రెడ్డి బాధితుడికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.




## గ్లోబల్ అల్యూమినియం కంపెనీలోఎల్పిజి లీకేజీపై ప్రదర్శన

తూప్రాన్ ఏప్రిల్ 8 ( జనం సాక్షి): ఎల్పీజీ గ్యాస్ లీకేజ్ పై మాక్ డ్రిల్ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ సహకారంతో గ్లోబల్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్2 లో విజయవంతంగా నిర్వహించినట్లు కంపెనీ ఇన్చార్జి హెడ్ వి ఎస్ ఎస్ ఎన్ రాజు తెలిపారు. మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం, కలకల్ గ్రామంలో ఉన్న గ్లోబల్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్--2 ప్రాంగణంలో సహకారంతో ఎల్పీజీ గ్యాస్ లీకేజ్ అత్యవసర పరిస్థితులపై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఫ్యాక్టరీ హెచ్ ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రాజు తెలిపారు.

## అక్రమంగా ఇసుక డంపింగ్ చేస్తే చర్యలు : ఎస్ఐ



మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 8 (జనం సాక్షి ):

కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపింగ్ ను అకస్మాత్తుగా నమ్మి దాగిన సమాచారంతో రెవెన్యూ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది దాడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేసిన లేదా డంపింగ్ చేసిన ప్రభుత్వ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు బుధవారం నాడు కిష్టాపూర్ గ్రామంలో నమ్మి దగిన సమాచారంతో సుమారు 45 ట్రిప్పుల అక్రమ ఇసుక సరేనా పత్రాలు లేనిచో డంపింగ్ చేసిన ఇసుకను అధికారులు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను సీజ్ చేసి ముగ్గు వేశారు. తదుపరి కొల్చారం తాసిల్దార్ ఆదేశాల మేరకు అక్రమంగా నిల్వచేసిన డంపింగ్ ఇసుకను 10-04-2026 నాడు 45 ట్రిప్పుల ఇసుక ప్రభుత్వం ధర 1,12,500 రూపాయలు నిర్ణయించడం జరిగింది. ఈ బహిరంగ వేలంపాట కిష్టాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో వేలం పాట వేస్తామని కొల్చారం తాసిల్దార్ ఒక ప్రకటన తెలిపారు ఈ ఇసుక వేలం పాటలు పాల్గొన్న వాళ్లు డి, డి రూపంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి కొల్చారం సబ్ ఇన్స్పెక్టర్ మొయినోద్దీన్, తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీవిద్య, కిష్టాపూర్ గ్రామపంచాయతీ అధికారి నస్రీన్, పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ అధికారి రవి, రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండ

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ గౌడ్**

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 08 : ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన మాల సామాజిక వర్గ కుటుంబమైన గుస్క కనకవ్వ కు మంజూరైన రూ.60,000 వేళా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు చెక్కును ఇంటివద్దకు వెళ్లి అందజేశారు.





## పాడైన రోడ్డుపై ప్రయాణం ఎలా ?

వెల్దండ ఏప్రిల్ 08 (జనంసాక్షి) : వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి చౌరస్తా (అడ్డా రోడ్డు) నుంచి అంకమోనికుంటకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. దీనిపై రాకపోకలకు వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటున్నారు. 20 ఏళ్ల కింద వేసిన ఏడు కిలోమీటర్ల రోడ్డుకు ఇప్పటివరకు ఒక్కసారైనా కనీసం మరమ్మతులు చేయలేదని గ్రామస్తులు మండి పడుతున్నారు. అడుగడుగునా బీటీ లేచి కంకర కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో తరచూ చిన్న చిన్న ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రోడ్డు మీదుగా చల్లపల్లి, బొల్లంపల్లి, ఈదమ్మ బండ తండా, అంకమోని కుంట, పోలేపల్లి గ్రామాల ప్రజలు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు పాడై గుంతలు ఏర్పడి, బీటి లేచిపోయి కంకర తేలి వాహనాలు పాడవుతున్నాయని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నూతన బీటీ రోడ్డును నిర్మించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్‌కు అంతా సిద్ధం

**- పార్లమెంటు కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



ఊర్కొండ ఏప్రిల్ 08, (జనం సాక్షి) : సంసత్ ఖేల్ మహోత్సవ్ అతిపెద్ద క్రీడా వేదికకు ఉర్కొండ మండలంలో క్రీడా మైదానం సర్వంగ సుందరంగా సిద్ధమైందని సంసద్ ఖేల్ మహోత్సవ్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కబడ్డీ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలో నేటి నుండి ఏప్రిల్ 24 వరకు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ను నిర్వహిస్తున్నామని గ్రామీణ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని సందర్భంగా తెలియజేశారు. ఏప్రిల్ 24వ తేదీ ముగింపు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ హాజరవుతున్నారని పార్లమెంటు పరిధిలోని అన్ని గ్రామాల మండలాల నియోజకవర్గ క్రీడాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**- ఉదండాపూర్ నిర్వాసితుల కృతజ్ఞత**

జడ్చర్ల, ఏప్రిల్ 8 (జనంసాక్షి): ఇచ్చిన హామీ ప్రకారం ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహారాన్ని రూ. 18 లక్షలకు పెంచి ఇప్పించి చినందుకు కృతజ్ఞతగా గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గతంలో సింగిల్ ఫ్యామిలీకి రూ. 6.5 లక్షలు, జాయింట్ ఫ్యామిలీకి రూ. 16 లక్షలుగా ఉన్న పరిహారాన్ని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని అందరికీ సమానంగా రూ. 18 లక్షలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దీనివల్ల నిర్వాసితులకు అదనంగా రూ. 142 కోట్ల పరిహారం దక్కనుండగా, ఇప్పటికే రూ. 150 కోట్లు విడుదలయ్యాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తంగెళ్లపల్లి శేఖర్, డిప్యూటీ సర్పంచ్ మ్యాతరి నరేష్, వార్డు సభ్యులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## మా గ్రామంలో పౌరసరఫరాల దుకాణం ఏర్పాటు చేయండి : సర్పంచ్ గోపి నాయక్

వీపనగండ్ల ఏప్రిల్ 9 ( జనం సాక్షి)
వీపనగండ్ల మండల పరిధిలోని నాగర్ల బండ తండాలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ గోపి నాయక్ తహసిల్దార్ ఎండి మైనదిన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగర్ల బండ తండా సర్పంచ్ గోపి నాయక్ మాట్లాడుతూ ప్రతినెల రేషన్ బియ్యం తీసుకోవడానికి తూముకుంట గ్రామానికి వెళ్లవలసి వస్తుందని అన్నారు. మా గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో తాండ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే తాండకు రేషన్ షాప్ ఏర్పాటు చేసి మా గ్రామ ప్రజలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను కోరారు. స్పందించిన తహసిల్దార్ పై అధికారులతో మాట్లాడి సమస్యను



పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇస్లావత్ చిట్టి రవి, నాగర్ల బండ తండా కాంగ్రెస్ నాయకులు భాస్కర్, పాండు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం

**- కేజీబీవీ అదనపు గదులకు భూమి పూజ**

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 8 జనం సాక్షి.
ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మండలాల్లో నూతన కార్యాలయ భవనాల ఏర్పాటుకు కృషి చేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి అడుగుపెట్టి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం పక్కనే రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహంలో ఏర్పాటుచేసిన గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 88 లక్షల వ్యయంతో చేపట్టనున్న అదనపు మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన,



భూమి పూజ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో ఈ భవనాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులకు ముఖ్యమైన సేవలు అందిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారులతో సమన్వయం, సమాచారం వేగంగా చేరవేయడం వంటి అంశాల్లో మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్పంచి మద్దిలేటి, డీఈఓ అబ్దుల్ ఘని, బి డబ్ల్యు ఓ సుధారాణి,



తాసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో అభినారాయణ, ఎంపీ ఓ రాజు, మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్, ఇతర అధికారులు తదితరులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి సర్పంచ్ గున్నెల శ్రీనివాస్ చేయూత

వెల్దండ ఏప్రిల్ 08 (జనంసాక్షి) :
మండల పరిధిలోని రాచూరు గ్రామ సర్పంచ్ గున్నెల శ్రీనివాస్ తన ఎన్నికల ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మరోసారి ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో విజయం సాధిస్తే గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లికి రూ.10,116 కానుకగా అందజేస్తానని ఇచ్చిన మాటను అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం రాచూరు గ్రామానికి చెందిన దుబ్బ రాములు -- సాయమ్మ దంపతుల రెండవ కుమార్తె మమతకు పెళ్లి కానుకగా రూ.10,116లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ చేసిన సేవలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆడబిడ్డల కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ, సమాజంలో మంచి సందేశాన్ని ఇస్తున్నారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సురేష్ రెడ్డి, గంగాధరి రమేష్, గంగాధరి శ్రీనివాస్, మదార్, వెంకోబా, అర్జున్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరంగాపూర్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 8 జనం సాక్షి.
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో కమాన్ హాల్ దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ మండల బిఎల్ఎ మరియు మండల అధ్యక్షులు. ఉపాధ్యక్షులు. కార్యదర్శులు. అన్ని రకాల పదవులు ఉన్నటువంటి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్లు ఇవ్వడం కోసం సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శిగా శ్రీరంగాపూర్ మండల ఇన్చార్జిగా తోమలేపల్లి మన్యం, శ్రీ హరి రాజు ,బి. రాములు యాదవ్ ,శ్రీరంగాపురం మండల గ్రామ సర్పంచులు శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి నాగసానిపల్లి గ్రామ సర్పంచ్ రాజు, సేరిపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య ,మాజీ ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు శ్రీరంగాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండ్ మాజీ డైరెక్టర్లు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు సోషల్ మీడియా నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

